తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

శుక్రవారం
9 జనవరి 2026

పేజీలు : 08

# 10వ తరగతి ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, జనవరి 8, (జనంసాక్షి) :** 10వ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా సైన్స్ కేంద్రం లో జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య తో కలిసి ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో 10వ తరగతి వార్షిక పరీక్షలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2026 మార్చ్ నెలలో 10వ తరగతి వార్షిక పరీక్షకు సిద్ధమవుతున్న ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహించి, 100 శాతం ఉత్తీర్ణతతో పాటు ఉత్తమ ఫలితాల సాధన దిశగా ప్రధానోపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలని, 100 శాతం ఫలితాల సాధనకు అవసరమైన కార్యాచరణ రూపొందించుకోవాలని, విద్యార్థుల తల్లిదండ్రులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ విద్యార్థులలో పురోగతికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆధునిక యాంత్రికరణ ద్వారా అన్ని రంగాలలో పని సులభతరం అవుతుందని, ఈ క్రమంలో విద్యార్థులు ఏకాగ్రతతో విద్య అభ్యసించి అన్ని రంగాలలో రాణించే విధంగా కృషి చేయాలని తెలిపారు. ప్రతి సబ్జెక్టు పై విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని, తెలుగు, ఇంగ్లీష్ భాషలలో పట్టు సాధించేలా చదవడం, మాట్లాడటం, రాయడం తప్పనిసరిగా వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిర్ణీత గడువులో సిలబస్ పూర్తి చేయాలని, విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని తెలిపారు. గత విద్యా సంవత్సరంలో 96.4 శాతం ఫలితాలు సాధించడం జరిగిందని, ఈ విద్యా సంవత్సరంలో పూర్తి స్థాయిలో సాధించేలా అంకితభావంతో కృషి చేయాలని తెలిపారు.

అనంతరం జిల్లా కేంద్రంలోని హోటల్ కుందన లో మంచిర్యాల, నిర్మల్ జిల్లాలకు చెందిన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారులు, ఆదర్శ పాఠశాలల బాలికల సంక్షమ వసతి గృహాల వార్డెన్ లకు నిర్వహించిన 2వ రోజు శిక్షణ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారితో కలిసి హాజరయ్యారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో బాలికలకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారికి భద్రత, భరోసా అందించాలని తెలిపారు. ప్రభుత్వం విద్య అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ఈ క్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో బాలికల విద్యకు ప్రాముఖ్యత అందిస్తుందని తెలిపారు. అధికారులు, సిబ్బంది శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలలలో అమలు చేయాలని తెలిపారు. జిల్లా విద్యాధికారి, ప్రత్యేక అధికారులు మిగతా 7లో..

# వారానికి రెండు సార్లు రాని సీతనగరం ప్రిన్సిపాల్

- విద్యార్థుల వనరులను వాడుకుంటున్నారు
- గిరిజన ఆశ్రమ పాఠశాలను పట్టించుకునేది ఎవరు..?
- గిరిజన ఆశ్రమ పాఠశాలలపై జిల్లా అధికారుల తనిఖీలు కరువు.
- సమయానికి రాని ఉపాధ్యాయులు,ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్న వార్డెన్ లు.
- అధికారులపై విమర్శలు గుప్పిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు.





**గూడూరు, జనవరి 8 (జనంసాక్షి) :** గూడూరు మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలపై, పనిచేస్తున్న ఉపాధ్యాయులు, వార్డెన్ లు సమయపాలన పాటించకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని గూడూరు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. అలాంటి వారిపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఆ సారు గురుకులానికి పెద్దసారు అయితే ఎప్పుడు ఎవరడిగినా అవుట్ ఆఫ్ కవరేజ్ అనే మాటే వినబడుతుంది వివరాల్లోకి వెళితే మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సీతానగరం గిరిజన సంక్షమ ఆశ్రమ బాలుర పాఠశాల లో నిర్లక్ష్యం అధికారుల అవినీతి రాజ్యమేలుతున్నట్లు గ్రామస్తులు విమర్శలు చేస్తున్నారు.గిరిజన సంక్షమ ఆశ్రమ బాలుర పాఠశాల నిర్వాహకులు బాధ్యతగా ఉండాల్సి ఉండగా ఉదాసీనత ప్రదర్శించడమే కాకుండా విద్యార్థులను ఇబ్బంది పెడుతూ ఆర్థికంగా వారి వనరులను సైతం మిగతా 7లో..

# గంగారం రోడ్డు దగ్గర హోటల్ దగ్ధం

- ఆర్థిక సహాయం చేసిన మాజీ సర్పంచ్ తెప్పల బ్రదర్స్





**కాటారం, జనవరి 8 (జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గంగారం గ్రామంలో గురువారం హోటల్ పూర్తిగా కాలి బూడిదయింది. గంగారంలో కుమ్మరి దుర్గయ్య మమత కుటుంబం హోటల్ నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నారు. వారికి చెందిన హోటల్ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా కాలిపోయింది. అయ్యప్ప మాలధారణలో ఉన్న దుర్గయ్య భిక్షకు వెళ్ళగా, ఆయన భార్య మమత పనిమీద బయటకు వెళ్ళారు. అనుకోకుండా మంటలు చిలరేగి హోటల్ తో పాటు సామాగ్రి పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. మోటార్ సైకిల్ తో పాటు సుమారు లక్ష రూపాయల వరకు నగదు సైతం కాలిపోయినట్లు బాధితులు బోరున విలపిస్తూ తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న గంగారం మాజీ సర్పంచ్ తెప్పల దేవేందర్ రెడ్డి, తెప్పల ప్రభాకర్ రెడ్డి లు సంఘటన స్థలాన్ని సందర్శించారు. బాధితులకు ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులను అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. పదివేల రూపాయలు నగదు తో పాటు 25 కేజీల బియ్యం తదితర వంట సామాగ్రిని అందజేశారు. బాధితులకు భరోసా కల్పించారు. మంత్రి శ్రీధర్ బాబుతో మాట్లాడి ప్రభుత్వం నుండి నష్టపరిహారం వచ్చే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు.

# ప్రజలకు, ప్రభుత్వాలకు వారధి పత్రికలు

- నిష్పక్షపాతంగా వ్యవహరించాలి
- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్



వార్త మెయిన్ 7లో

# కాంగ్రెస్‌లో చేరిన ప్రముఖ న్యాయవాది అజారుద్దీన్

**నిర్మల్ బ్యూరో, జనవరి08 (జనంసాక్షి)** :మైనార్టీల సంక్షమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన అబ్దుల్ కలాం ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు, న్యాయవాది మహమ్మద్ అజరుద్దీన్ గురువారం హస్తం పార్టీలో చేరారు. ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో ఖాదర్ పాషా, సయ్యద్ బదర్, మహమ్మద్ ఖుద్దుస్,నుస్రత్, షాహీద్, సయ్యద్ జహీర్, ఖైసర్, రియాజ్, మజారుద్దీన్, రహీమ్ ఉద్దీన్, యూనస్,



అర్షద్, జహీద్, ముజాహిద్, అహ్మద్, జహీర్, అహ్మద్, ఇసాక్, నజాం, వాజీద్, ఇసాక్, ఇల్యాస్, అఫ్రోజ్, ఫెరోజ్, అయాన్ ఖాన్, యూసుఫ్, రయిస్, ఆన్వర్, కలీమ్, మోయిన్, పాషా, అక్తర్, అలీమ్, సల్మాన్, అద్నాన్, సలీమ్, అహ్మద్, సోహెల్, జాకీర్, షాకీర్, లతీఫ్, నసీర్, అబ్దుల్ రెహమాన్, సమీర్, సయ్యద్ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సబ్ ప్లాన్ అమలు కోసం అదనపు కలెక్టర్‌కు వినతి

### జిల్లా అధ్యక్షులు గైని సాయి మోహన్



**నిర్మల్ బ్యూరో, జనవరి 08(:జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్రంలోని బీసీలందరికీ సామాజిక న్యాయం చేకూరాలంటే వెంటనే బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలని కోరుతూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో. గురువారం నిర్మల్ జిల్లా కలెక్టరేట్‌లో పార్టీ జిల్లా అధ్యక్షులు గైని సాయి మోహన్ జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా గైని సాయి మోహన్ మాట్లాడుతూ.. రాష్ట్ర జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీల సంక్షేమం కోసం బడ్జెట్‌లో జనాభా నిష్పత్తి ప్రకారం నిధులు కేటాయించాలని, ఆ నిధులు ఇతర రంగాలకు మళ్లించకుండా చట్టబద్ధమైన సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జెడ్లోడు శంకర్, జిల్లా మహిళా వింగ్ అధ్యక్షురాలు లక్ష్మి, అధికార ప్రతినిధి సుతారి శంకర్, ఉపాధ్యక్షులు గోధురి రమేష్, మైనారిటీ అధ్యక్షులు సాబీర్, కోశాధికారి మారుతీ సిందే, యూత్ అధ్యక్షులు పసుల హరీష్, కుంటాల మండలం యూత్ అధ్యక్షులు మగ్గిడి రాము జిల్లా కమిటీ సభ్యులు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. బీసీల అభివృద్ధి కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించి సబ్ ప్లాన్ అమలుపై నిర్ణయం తీసుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు.

## అమ్మకు అక్షరమాల పై శిక్షణ కార్యక్రమం



**పరకాల, జనవరి 8 (జనం సాక్షి)** :మహిళల్లో అక్షరాస్యత పెంచడం కోసం ప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన కార్యక్రమం మెప్మా ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం రోజున పరకాల పురపాలక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేశారు. మెప్మాలో పనిచేస్తున్న ఆర్పి లకు స్వయం సహాయ సంఘం అధ్యక్షు లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ముఖ్యఅతిథిగా పరకాల ఆర్డిఓ కే నారాయణ మాట్లాడుతూ మహిళల్లో నిరక్షరాస్యత లేకుండా ప్రతి ఒక్కరూ చదవడం, రాయడం కోసం ప్రభుత్వం ద్వారా మూడు నెలల శిక్షణ ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళా సంఘాల్లో ఉన్న నిరక్షరా స్యలను గుర్తించి వారికి చదవడం రాయడంపై ఏర్పాటు చేసిన శిక్షణను వినియోగిం చుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మెప్మా టిఎంసి సతీష్ మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మీనాక్షి నటరాజన్ దగ్గరికి చేరిన పాలకుర్తి

### కాంగ్రెస్ పంచాయతీ



**తొర్రూరు జనవరి 8 (జనం సాక్షి):** మున్సిపల్ ఎలక్షన్ల ముందు కాంగ్రెస్ పార్టీలో అనూహ్య పరిణామాలు అసమ్మతినేతలు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజ్యంతో భేటీ కావడం నియోజకవర్గంలో తీవ్ర చర్చలు జరుగుతున్నాయి. ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మీనాక్షి నటరాజన్ తో భేటీ అయిన తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, కాంగ్రెస్ సీనియర్ నేత కిషోర్ రెడ్డి, తొర్రూరు మాజీ ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి , మరికొందరు నాయకులు పాల్గొన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , వారి అత్త ఝాన్సీ వర్సెస్ అసంతృప్త నేతల మధ్య కొంతకాలంగా కోల్డ్ వార్ నడుస్తూ ఉంది. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మేజర్ గ్రామపంచాయతీలను కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ గురించి,పార్టీ లోని వాస్తవాలను మీనాక్షి నటరాజన్ కు వివరించిన నేతలు .

## కానిస్టేబుల్ కుటుంబాన్ని పరామర్శించిన బలరాం జాదవ్

**సోనాల జనవరి8(జనంసాక్షి):**బాధలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించిన బలరాం జాదవ్. గురువారం రోజున సోనాల మండలం సంపత్ నాయక్ తాండా (పార్డి) గ్రామానికి చెందిన రాథోడ్ కైలాస్ గారి సోదరుడు రాథోడ్ విలాస్ (కానిస్టేబుల్) రెండు రోజుల క్రితం ఆకస్మాత్తుగా గుండెపోటుతో చనిపోయారు అనే విషయం తెలుసుకున్న రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ బాధలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి, పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చారు.



# జర్నలిస్టులపై ఎమ్మెల్యే రేవూరి అనుచిత వ్యాఖ్యలు

## నిరసనగా జర్నలిస్టుల రాస్తారోకో



**పరకాల, జనవరి 8 (జనం సాక్షి):**పరకాల బస్టాండ్ వద్ద ఆక్రమణలు తొలగింపును పరిశీలించేందుకు గురువారం రోజున ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అధికారులతో కలిసి బస్టాండ్ కు వచ్చిన క్రమంలో స్థానిక జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేయడానికి జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. నిరసనగా రాస్తారోకో నిర్వహించారు. స్థానిక జర్నలిస్టులు ట్రాఫిక్ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లే ప్రయత్నం చేయగా దురుసు మాటలతో చిందులు వేశారు. జర్నలిస్టులు అయితే ఏంటి ఎవరికి వకల్త పుచ్చుకొని మాట్లాడుతున్నారని ఆగ్రహంతో అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం వకాల్తా పుచ్చుకుంటున్నామని చెప్పబోయే ప్రయత్నంలో మళ్లీ ఆగ్రహంతో ఊగిపోయారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ జర్నలిస్టులు న్యూస్ కవరేజ్ చేయకుండా బయటికి వచ్చారు ఎమ్మెల్యే వ్యాఖ్యలు ప్రజాస్వామికమనీ ,వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం అమరధామంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లా డుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తున్న జర్నలిస్టులపై ఎమ్మెల్యే రేవూరి నోరు పారేసుకోవడం గర్హనీయం అన్నారు. జర్నలిస్టులు ప్రజల పక్షం అని, ఎమ్మెల్యే ప్రస్తుతం ఎవరి వకల్త పుచ్చుకొని బస్టాండ్ ఆక్రమణల ఇనుప కంచ తొలగించారని జర్నలిస్టులు ప్రశ్నించారు. స్వార్థ రాజకీయాల కోసం పరకాల ప్రజల ప్రయోజనాలను ఘనంగా పెడుతూ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి జర్నలిస్టులపై చిందులు తొక్కుతూ ప్రజాస్వామిక విలువలను తుంగలో తొక్కారని తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో చోల్లేటి సునేందర్, నేరెళ్ల పరుశు రాం, భలే రావు బాబ్జి, రావుల రాజు, కోగిల చంద్రమౌళి, వేణు, గూడేల్లి నాగేంద్ర, కార్తీక్, విజయ్, శ్రీనివాస్ రెడ్డి, చిర్ర సతీష్, సత్యం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పరకాల పట్టణ అభివృద్ధికి సహకరించాలి

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**పరకాల, జనవరి 8 (జనం సాక్షి):**పరకాల మున్సిపాలిటీ పరిధి లోని ఆర్ టీ సి బస్టాండ్ చుట్టు పరిసరాల ప్రాంతాలను అధికారులుతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో లోని చిరు వ్యాపారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చిరు వ్యాపారం చేసుకునే వారికి వారి యొక్క జీవనదారం కోల్పోకుండా ప్రత్యామ్నాయంగా స్థలం ఏర్పాటుకు త్వరితగతిన కేటాయించాలని అధికారులను ఆదేశి ంచారు. అలాగే బస్టాండ్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, మోడల్ బస్టాండ్ ఏర్పాటుకు చిరు వ్యాపారస్థులు సహకరించాలని అన్నారు. పరకాల పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి,ప్రజల సహకారంతోనే పరకాల పట్టణ అభివృద్ధి సాధ్యం ,గత పాలకుల వైఖరి వల్ల నిరాధారణకు గురైంది అన్నారు.

## ఉన్నత విద్యాభ్యాసం అందుబాటులో

### ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్యాపకులు

**సారంగాపూర్,జనవరి8(జనం సాక్షి)**నిర్మల్ జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు శ్రీ కే రమేష్ రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ మాథమాటిక్స్, శ్రీమతి జి. అర్చన, అసిస్టెంట్ ప్రొపెసర్ కెమిస్ట్రీ, శ్రీ. కే. శ్రీహరి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎకనామిక్స్ లు ప్రభుత్వ జూనియర్ కళాశాల సారంగపూర్, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ను గురువారం సందర్శించారు. ఈ సందర్శనలో, వారు విద్యార్థులతో మాట్లాడుతూ నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందుబాటులో ఉన్న విద్యా కోర్సులు, మౌలిక సదుపాయాలు, లైబ్రరీ, ప్రయోగశాలలు, ఎన్సిసి, ఎన్ ఎస్ ఎస, టాస్క్, ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్, జిమ్,స్కాలర్‌షిప్‌లు మరియు ఇతర సౌకర్యాల గురించి వివరంగా వివరించారు. అధ్యాపకులు విద్యార్థులను ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రేరేపించారు. ప్రవేశ విధానాలు కెరీర్ అవకాశాల గురించి వారికి తెలియజేశారు. ప్రభుత్వ డిగ్రీ స్థాయిలో ఉన్నత చదువుల గురించి ఇంటర్మీడియట్ విద్యార్థులలో అవగాహన కల్పించారు.



# కలిసికట్టుగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం



**నెరడిగొండ జనవరి8(జనంసాక్షి)**గ్రామాభివృద్ధి కి కలసికట్టుగా పని చేసుకుందామని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ అన్నారు. గురువారం రోజున మండలంలోని సావుర్ గాం లోనిగల ఎంపీపీఎస్ పాఠశాలలో కిచన్ షెడ్డు రాజరాజేశ్వర టెంపుల్ షెడ్ హనుమాన్ టెంపుల్ నిర్మాణ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని గ్రామ అభివృద్ధి ఐక్యతతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జాదవ్ కళ్యాణి మహేందర్ ఉప సర్పంచ్ జై సింగ్ మాజీ ఎంపీపీ సజన్ రాథోడ్ శివరెడ్డి మండల సర్పంచ్లు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దతూండ్ల లో చీరల పంపిణి



**మల్హార్,జనవరి 09(జనంసాక్షి)**మండల పరిధి లోని పెద్దతూండ్ల గ్రామం లో గురువారం రోజున రెండో విడత ఇందిరమ్మ చీరల పంపిణి చేసిన పెద్దతూండ్ల సర్పంచ్ బండారి నర్సింగం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మాజీ ఎంపిపి చింతల పల్లి మలహాల్ రావు మాట్లాడుతూ ప్రతి ఆడబిడ్డకు ఇందిరమ్మ చీరలు అందించాలనే లక్ష్యం తో కాంగ్రెస్ ప్రభుత్వం రెండో విడత ఇందిరమ్మ చీరల పంపిణి చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా యూత్ కార్యదర్శి మండల రాహుల్, వార్డు సభ్యులు తాటికొండ కేశవ చారి,జంబోజు సంధ్యారాణి రవీందర్, కాంగ్రెస్ నాయకులు జోడు రాజేశం, జక్కుల వెంకటస్వామి, మహిళా సోదరిమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇండ్ల నిర్మాణంలో మనమే ఫస్ట్ ఉండాలి

**ఆఫీసర్లు సమన్వయంతో కృషి చేయాలి**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**భూపాలపల్లి జిల్లా అధికారులతో సమీక్ష**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**ఇందిరమ్మ డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణంలో భూపాలపల్లి నియోజకవర్గం రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచేలా ఆఫీసర్లు సమన్వయంతో కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణంపై గృహ నిర్మాణ శాఖ, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో సకాలంలో ఫోటో క్యాప్చర్ చేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీడీవోలు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, గృహ నిర్మాణ శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని సూచించారు. ఇండ్లు మంజూరు కాబడిన లబ్ధిదారులు 45 రోజుల్లో నిర్మాణం ప్రారంభించకుంటే రద్దు చేయాలని స్పష్టం చేశారు. ఎంపీడీవోలు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, గృహ నిర్మాణ శాఖ ఏఈలు సమన్వయంతో నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణం చేపట్టేందుకు మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా రుణ సదుపాయం కల్పించాలని తెలిపారు. ఇల్లు నిర్మించుకునే పరిస్థితులు లేని లబ్ధిదారులకు లక్ష రూపాయల సహాయం అందించాలని సూచించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల ఖర్చులపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. నిధుల సమస్య ఏమిలేదని, బిల్లులు ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేస్తే నిధులు మంజూరు అవుతాయని స్పష్టం చేశారు. ప్రగతిలో ఉన్న ఇళ్ల నిర్మాణాన్ని మరింత వేగవంతం చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పీడి లోకిలాల్, పిఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, గృహ నిర్మాణ శాఖ డీఈ శ్రీకాంత్, నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల ఎంపిడిఓలు పాల్గొన్నారు.

## ఘనంగా లూయిస్ బ్రెయిలీ 207వ జయంతి వేడుకలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**భూపాలపల్లి పట్టణంలోని హెచ్‌ఎంఆర్‌డిఎస్ కేంద్రంలో గురువారం లూయిస్ బ్రెయిలీ 207వ జయంతి వేడుకలు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ, లూయిస్ బ్రెయిలీ అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడని అన్నారు. బ్రెయిలి లిపిని కనుగొని మొదటగా ఉన్న 12 చుక్కల బ్రెయిల్ లిపిని ఆరు చుక్కలుగా సరళీకృతం చేసి ప్రపంచవ్యాప్తంగా అంధులకు చదువు, జ్ఞానం అందించిన మహోన్నత వ్యక్తిగా లూయిస్ బ్రెయిలీ నిలిచారని తెలిపారు. ఆయన అంధులకే కాకుండా సమాజమంతటికీ ఆదర్శప్రాయుడని ఆమె పేర్కొన్నారు. జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ ఆవిష్కరణ అంధుల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంఆర్‌డిఎస్ కేంద్ర నిర్వాహకులు రజిత, రాజయ్య, జిల్లా మహిళా, శిశు సంక్షేమశాఖ సిబ్బంది అర్జున్, క్రిష్ణ, సురేష్, హెచ్‌ఎంఆర్‌డిఎస్ సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడిగా సతీష్ కుమార్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడిగా క్యాతం సతీష్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలంగాణ ప్రాంత రాష్ట్ర అధ్యక్షులు కామార్థపు మురళి తెలిపారు. జిల్లా కేంద్రంలో గురువారం పద్మశాలి కుల సంఘం జిల్లా స్థాయి సమావేశం జరిగింది. రాష్ట్ర అధ్యక్షులు కామార్థపు మురళి సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా సతీష్ కుమార్ తో పాటు ప్రధాన కార్యదర్శిగా భీమనాదుని సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులుగా గొనే బాస్కర్, భాగవతం బిక్షపతి గార్లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికైన 32 మంది పాలకవర్గ సభ్యులకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు కామార్థపు మురళి, ప్రధాన కార్యదర్శి రాచెర్ల రామ్‌చందర్ రావు, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, భారత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, వరంగల్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సాంబారి సాంబారావు, వివిధ మండలాల కుల సంఘం నాయకులు, పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# పిఆర్టియు క్యాలెండర్ ఆవిష్కరణ



**మంగపేట జనవరి 08(జనంసాక్షి)**పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ లను గురువారం మండల విద్యాశాఖ అధికారి పొదెం మేనక ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో పిఆర్టియు మండలశాఖ అధ్యక్షుడు చందా భద్రయ్య అధ్యక్షతన మండల విద్యాశాఖ అధికారి పొదెం మేనక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మద్దెల నాగేశ్వరరావు, రాష్ట్ర అసోసియేట్ అద్యక్షులు కాసర్ల రమేష్, పొదెం కేశవరావు, జిల్లా బాధ్యులు బోదేబోయిన నర్సింగరావు, ఈసం అనసూర్య, మండల బాధ్యులు చేరాల రాజేశ్వరరావు, క్రాంతి కుమార్, మాధురి దేవి, పెనక సత్యనారాయణ, గద్దల నరసింహులు, నాగేందర్, వెంకటేశ్వర్లు, అనంతరావు, రాందాస్ రమేష్, చంద్రశేఖర్, సునీత తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కోసం మొదటి గ్రామ సభ

## బోర్ల గూడెం సర్పంచ్ అజ్మీర దరంసింగ్

**మహా ముత్తారం జనవరి 08 (జనం సాక్షి)** మన గ్రామ అభివృద్ధి కోసం మొట్ట మొదటి గ్రామసభ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. గురువారం మండలంలోని బోర్ల గూడెం గ్రామపంచాయతీ గ్రామసభ నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అజ్మీర దరం సింగ్ ఆధ్వర్యంలో ,ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, హాజరై గ్రామ పంచాయతీ లో గల గ్రామ అభివృద్ధి సమస్యలను చర్చించుకోవడం జరిగింది. సమావేశం అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వివిధ సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. సభను ఉద్దేశించి సర్పంచ్ అజ్మీర దరంసింగ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కారం చేస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతో బోర్లగూడెం లో వార సంతను ప్రారంభించామని తెలిపారు.డ్రైనేజీ సమస్యను కూడా త్వరలోనే పరిష్కారం చూపిస్తామని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం గ్రామ ప్రజలందరూ సహకరించాలని తెలిపారు. గ్రామ అభివృద్ధి విషయంలో సమస్యలు ఉంటే పంచాయతీ కార్యదర్శి కి తెలియజేయాలని సర్పంచ్ సూచిం చారు. ఈ సమావేశంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శిరిష,నాబార్డ్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ శేరి వీరన్న, ఉపసర్పంచ్ సాంబశివారెడ్డి,వార్డు సభ్యులు ముకులోత్ శ్రీనివాస్, అజ్మీర పావని, కొడారి రాజేందర్, ఆసంపల్లి శైలజ, ఎనుముల అరుణశ్రీ, ఆశోదుల శారద, భీముని అశోక్, కోట రాజయ్య, పెద్ది సమ్మక్క తో పాటు ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.



## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలగజేస్తాయి

## ఎస్సై సృజన్ కుమార్



**పాలకుర్తి/దేవరుప్పుల జనవరి 08(జనంసాక్షి)** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవరుప్పుల మండలం. అప్పిరెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మెగా క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని ఎస్సై సృజన్ కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ క్రీడల్లో విజేతలకు మొదటి బహుమతిగా రూ,16.116/-షీల్డ్, ద్వితీయ బహుమతి గా రూ, 11.116/-షీల్డ్ అందించనున్నారు, ఈ సందర్భంగా ఎస్సై సృజన్ కుమార్ మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసంతో పాటు శారీరక దారుఢ్యానికి దోహదం చేస్తాయని అన్నారు, యువత క్రీడలో రాణించాలని ఆకాంక్షించారు. స్నేహపూరిత వాతావరణం లో క్రీడలను నిర్వహించు కోవాలన్నారు. మొదటి బహుమతిని సర్పంచ్ కౌడగాని అనుష నర్సింగరావు, ద్వితీయ బహుమతినీ ఉపసర్పంచ్ భాషిపెల్లి కళ్యాణి సోమాజి అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు,ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు యువత పాల్గొన్నారు,

## గ్రామ ప్రజలకు త్రాగునీటిసమస్యఉండకూడదు

### బోర్ల గూడెం సర్పంచ్ ధరం సింగ్ ఉప సర్పంచ్ సాంబశివారెడ్డి



**మహా ముత్తారం జనవరి 8 (జనం సాక్షి)** గ్రామ ప్రజలకు త్రాగునీటి సమస్య ఉండకూడదు అని సర్పంచ్ ఉప సర్పంచ్ తెలిపారు. గురువారం బోర్ల గూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామ సభలో పలు సమస్యల చర్చ అనంతరం గ్రామ ప్రజలకు త్రాగునీటి సమస్య ఉండకూడదు అని సర్పంచ్ ఉప సర్పంచ్ కార్యదర్శి గ్రామమంతా తిరిగి చూశారు. గేట్ వాల్ సమస్య ఉంటే వెంటనే కొత్త గేటు ఏర్పాటు చేశారు. త్రాగునీటి సమస్య మరియు పారిశుద్ధ్యం సమస్య గ్రామంలో ఎక్కడ ఉండకుండా సిబ్బంది చూసుకోవాలని తెలియజేశారు.

## పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని వినియోగించుకోవాలి



**శాయంపేట ,జనవరి 8 (జనం సాక్షి)** పశుగణనాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధశాఖ ఆధ్వర్యంలో శాయంపేట మండలం తహరాపూర్ గ్రామంలో ఉచిత పశు గర్భకోశవ్యాధుల చికిత్స శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కుక్కల సరోజన ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో మండల పశువైద్యధికారి డాక్టర్ పి.సునీల్ మాట్లాడుతూ రైతులు గోపాలమిత్రుల సేవలు వినియోగం చేసుకోవాలని ,పశువులు ఎద కు వచ్చినపుడు కృత్రిమ గర్భధారణ చేయించాలని, పశుగ్రాసలు సాగు చేసుకోవాలని, దూడలకు నట్టల నివారణ మందులను త్రాగించుకోవాలని, గర్భకోశవ్యాధుల చికిత్స శిబిరం లను వినియోగి ంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఉప్పసర్పంచ్ శ్రీనివాస్, పశు వైద్య సిబ్బంది రవీందర్ రెడ్డి, రమేష్ బాబు, గోపాలమిత్ర సూపర్ వైజర్ ఎన్. ప్రకాష్ రెడ్డి, గోపాలమిత్రులు సతీష్, సుదర్శన్, కుమార్ ప్రజ్వల్ ప్రతినిధి అమరేందర్ రెడ్డి మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతను బాధ్యతగా తీసుకోవాలి

## జిల్లా రవాణాశాఖ అధికారి సంధాని

### స్టూడెంట్స్ తో అవగాహన సదస్సు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**రహదారి భద్రతను ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని జిల్లా రవాణాశాఖ అధికారి సంధాని అన్నారు. రహదారి భద్రతా వారోత్స వాల సందర్భంగా గురువారం మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో రవాణా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రహదారి భద్రతా నియమాలు, ట్రాఫిక్ సంకేతాల ప్రాముఖ్యత, హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం అవసరం తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణాశాఖ అధికారి మాట్లాడుతూ రహదారి ప్రమాదాల నివారణలో బాధ్యత ఎంతో ముఖ్య మని విద్యార్థులకు తెలియజేశారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా రహదారి భద్రత అంశంపై విద్యార్థులతో ముగ్గుల పోటీలు నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నా రు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ ఏఎంవిఐ సుందర్ లాల్, పరిపాలన అధికారి రత్న పాఠశాల ప్రిన్సిపాల్ స్వప్న, పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామంలో సమస్యల పరిష్కారించాడికే గ్రామసభ

## సర్పంచ్ హాశీనాభానో




**మహదేవపూర్ :జనవరి 8 (జనంసాక్షి)** గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించడం కోసం గ్రామసభ నిర్వహించడం జరిగిందని మహదేవపూర్ గ్రామ సర్పంచ్ హాశీ నాభానో. అక్బర్ అన్నారు. గురు వారం రోజున మహదేవపూర్ గ్రామపంచాయతీలో కార్యాలయంలో సర్పంచ్ హాశీనాభానో అధ్యక్షతన మొట్టమొదటి గ్రామసభ నిర్వహించడం జరిగింది. గ్రామ సభకు ఉప సర్పంచ్ శ్రీజ వార్డు సభ్యులు పలు శాఖలకు సంబంధించిన పంచాయతీరాజ్ ఆరోగ్య రెవెన్యూ విద్య ఐసిడిఎస్ అధికారులు ఉపాధి హామీ అధికారులు పాల్గొన్నారు. గ్రామ సభలో గ్రామానికి సంబంధించిన పలు సమస్యల వివరాలను ప్రభుత్వము నుండి అందే పథకాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామములో ఉన్న పలు సమస్యల కోసమే గ్రామసభ నిర్వహించడం జరిగిందని గ్రామ ప్రజలు గ్రామంలో ఉన్న సమస్యలను పాలకవర్గం దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే దిశగా పాలకవర్గం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కల్పన సర్పంచ్ హాసీనాబానో . ఉప సర్పంచ్ శ్రీజ. వార్డు సభ్యులు. కోర్టు శైలజ. అస్రార్. నహీముద్దీన్. గడ్డం స్వామి. శేఖర్ శేఖర్ .రాములు. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో వృద్ధులకు నిత్య భోజన పంపిణీ



**కాళేశ్వరం, జనవరి 09 , ( జనం సాక్షి).** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం లోని కాళేశ్వరం లో స్కంద ఆశ్రమం ఆధ్వర్యంలో వృద్ధులు, నిరుపేదలకు నిత్యం భోజనం అందించే సేవా కార్యక్రమాన్ని వ్యవస్థాపకులు మాదుగుల చంద్రశేఖర్ శర్మ, కాళేశ్వరం మాజీ ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ శర్మ మాట్లాడుతూ వయోభారం కారణంగా ఉపాధి లేక, ఒంటరిగా జీవిస్తున్న వృద్ధులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా మారనుందని ఆయన పేర్కొన్నారు.కాళేశ్వరం గ్రామాల్లోని పలు వాడల్లో ఉన్న నిరుపేద వృద్ధుల ఇళ్లకు వెళ్లి ఇంటింటికి భోజనాలు పంపిణీ చేశారు. వృద్ధులు భోజనం అందుకున్న వెంటనే నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ శుభానంద బ్రాహ్మణ సత్రము చేపట్టిన ఈ సేవా కార్యక్రమం నిత్యం కొనసాగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సమాజంలో వృద్ధులను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని దాతలు, సేవ మనసున్న వారు ఈ కార్యక్రమానికి సహకరించాలని ఆయన కోరారు.ఈ సేవా కార్యక్రమం కాళేశ్వరం ప్రాంతంలో మానవతా సేవలకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# అక్రమ సంబంధం హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదీ



**కాటారం జనవరి 8(జనం సాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా,కాటారం మండల పరిధిలో నమోదైన అక్రమ సంబంధం హత్య కేసులో నేడు నిందితునికి జీవిత ఖైదు రమేష్ బాబు ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ న్యాయస్థానం, భూపాలపల్లి తుది తీర్పును వెలువరించింది.ఈ కేసులో నిందితుడు రాదండి రవి ను దోషిగా నిర్ధారించిన న్యాయస్థానం, అతనికి జీవిత ఖైదీ కారాగార శిక్షతో పాటు రూ.10,500/- జరిమానా విధించింది.కేసు వివరాలు లోకి వెళ్తే. కాటారం మండలం విలసాగర్ గ్రామానికి చెందిన నిందితుడు రాదండి రవి అదే గ్రామానికి చెందిన బోడ పూజ మధ్య కొంతకాలంగా అక్రమ సంబంధం కొనసాగుతోంది. ఈ క్రమంలో నిందితుడు పూజ వద్ద నుండి సుమారు రూ.5 లక్షల నగదు మరియు బంగారు ఆభరణాలు తీసుకున్నాడు. అనంతరం ఆమె వివాహం చేసుకోవాలని ఒత్తిడి చేయడంతో, నిందితుడు ఆమెను హతమార్చాలని పథకం రచించాడు.అందులో భాగంగా 12 మార్చ్ 2019 రాత్రి సుమారు 10.00 గంటల సమయంలో, పూజ ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి ఆమెపై కిరోసిన్ పోసి నిప్పంటించాడు. తీవ్రంగా గాయపడిన పూజను హాస్పిటల్‌కు తరలించగా, చికిత్స పొందుతూ 13 మార్చి 2019న మృతి చెందింది.ఈ హత్య కేసును పోలీసులు శాస్త్రీయంగా దర్యాప్తు చేసి పక్కా ఆధారాలతో చార్జ్‌షీట్ దాఖలు చేయగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఎదులాపురం శ్రీనివాస్ సమర్థవంతంగా వాదనలు వినిపించడంతో నిందితుడికి శిక్ష ఖరారైంది.ఈ కేసు దర్యాప్తులో సీఐలు హథిరాం, కే. శివప్రసాద్, ఎస్ఐ నరేష్, లైజెనింగ్ ఆఫీసర్ వెంకన్న, సీడీఓ రమేష్ లు కీలకంగా పనిచేసినందుకు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపిఎస్ గారు వారిని అభినందించారు.ఈ తీర్పుతో నేరాలకు పాల్పడే వారికి కఠిన శిక్షలు చట్టం ముందు ఎవరూ తప్పించుకోలేరని పోలీసులు స్పష్టం చేశారు.

# నిరుద్యోగ యువతను మోసం చేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం



**హనుమకొండ ప్రతినిధి జనవరి 8 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తుందని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ విమర్శించారు. గురువారం హనుమకొండ రాంనగర్ సుందరయ్య భవన్ లో డివైఎఫ్ఐ జిల్లా కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశం రమేష్ ప్రసంగించారు. నిరుద్యోగ యువతకు అనేక మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేసిందని,దేశంలో బీజేపీ, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీలు యువతకు ఇచ్చిన హామీలు కేవలం ఓట్లు దక్కించుకునే ఎత్తుగడలేనని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికిన బిజెపి ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకుండా ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పుతుందని, ఉద్యోగాలు లేకుండా చేస్తుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఏటాలక్ష ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ల తోనే ఉద్యోగాలను భర్తీ చేసి చేతులు దులుపుకుందని, ఉద్యోగాలు ఇచ్చేంతవరకు నిరుద్యోగ భృతి నెలకు 4,000 నిరుద్యోగ భృతి ఇస్తామని మోసం చేసిందని, బోగస్ హామీలతోనే గడుపుతుందని అన్నారుఇటీవల ప్రవేశపెట్టిన 'రాజీవ్ యువ వికాసం' పథకం కూడా మరో నిరాశగా మిగిలిందని అన్నారు.ఎన్నికల సమయంలో ప్రతి యువతి కి చేతికి ఒక స్కూటీ ఇస్తామని చెప్పిన హామీ కూడా మరచిపోయారని విమర్శించారు. నిరుద్యోగ యువతపై నిర్లక్ష్యం వీడి కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఇస్తామని రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వాలని రాష్ట్రంలో జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ కార్యదర్శి డి.తిరుపతి, జంపాల రమేష్ ,నాయకులు సముద్రాల అనిల్,మంద తేజ , బండారి నరేష్, ఎస్కే సమీర్, వేముల కర్ణాకర్, పల్లర్ల సతీష్, పాల్గొన్నారు.

# కేయూ భూములు విద్యార్థులు అవసరాలకు వినియోగించాలి



**హనుమకొండ ప్రతినిధి జనవరి 8 (జనం సాక్షి) :**కేయూ భూముల్లో విద్యార్థుల అవసరాలు తప్ప ఇతర ప్రభుత్వ, పోలీస్ శాఖలకు కేటాయించవద్దని కేయూ పరిశోధక విద్యార్థి, జేఏసీ అధ్యక్షులు డి.తిరుపతి అన్నారు.కేయూ స్థలం ఇతర శాఖలకు కేటాయించవద్దని కేయూ జేఏసీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడారు.కాకతీయ యూనివర్సిభూములు క్రమంగా ప్రభుత్వ కార్యాలయాలకు అడ్డాగా మారుతుందనీ,యూనివర్సిటీ భూములు,పరిశోధనలు, కొత్త కోర్సుల విభాగాల ఏర్పాటు, హాస్టళ్ల నిర్మాణం, మరియు క్రీడా మైదానాల కోసం ఉద్దేశించినవి.విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న కొద్దీ వారికి వసతులు కల్పించాల్సింది పోయి, ఉన్న భూమిని పోలీసు శాఖకు లేదా ఇతర విభాగాలకు కేటాయించడం వల్ల భవిష్యత్తులో యూనివర్సిటీ విస్తరణకు స్థలం లేకుండా పోతుంది,గతంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ పేరుతో సీఆర్పీఎఫ్ కి భూమి ఇవ్వడం, వారు వెళ్ళిపోయాక మళ్ళీ దాన్ని యూనివర్సిటీకి అప్పగించకుండా కాజీపేట ఏసిపి కార్యాలయానికి కేటాయించాలనుకోవడం,ఒక్కసారి ప్రభుత్వ భవనాలు క్యాంపస్‌లోకి వస్తే, ఆ తర్వాత ప్రజా రాకపోకలు పెరిగి, క్యాంపస్ లో ఉండాల్సిన ప్రశాంతత వాతావరణం దెబ్బతింటుంది.ఏసిపి కార్యాలయం ఏర్పాటుకు బదులు విద్యార్థులకు అందులో హాస్టల్ వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేయూ జేఏసీ ప్రధాన కార్యదర్శి బోస్కు నాగరాజ్, కోశాధికారి రేగుల నరేష్, పి. అభిరామ్ రమేష్, విద్యార్థి సంఘ నాయకులు రమేష్, రాజశేఖర్ ఎస్.అనిల్, ఎం.సాయి, లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి సర్పంచ్ మామిడి శెట్టి సుగుణ



**ములుగు/వెంకటాపూర్,జనవ రి08( జనం సాక్షి):**మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నాణ్య మైన భోజనం అందించాలని వెంకటాపూర్ సర్పంచ్ మామిడి శెట్టి సుగుణ అన్నారు. గురువారం రోజున ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమస్యల గురించి అడిగి తెలుసుకు న్నారు. సర్పంచ్ సుగుణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మంది పేద విద్యార్థులు ఉంటారని విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని అన్నారు. విద్యార్థులకు రోజు వారి పాఠశాల మెనూ ఆధారంగా ఆహార నాణ్యత సరిగా అందుతున్నాయా లేదా అని విద్యార్థుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన సిబ్బందిని వంట కూరలను మంచిగా వండాలని హెచ్చరించారు. విద్యార్థులు చదువు తో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు.విద్యార్థులకు క్రీడా సామగ్రి ని అంద జేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు మామిడి శెట్టి కోటి,మాజీ యస్ యం సి చై ర్మన్ చీకుర్తి రమేష్,వార్డు మెంబర్లు బానోతు సునీల్ గవాస్కర్,నల్ల కోటి,కాంగ్రెస్ మండల నాయకులు జాకీర్,అన్నేవెన శ్రావణ్, మిలుకురి యుగేందర్,బుస్సా గణేశ్,బానోతు రాజేందర్ పాల్గొన్నారు.

## బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని తగలబెట్టిన దేశద్రోహులను కఠినంగా శిక్షించాలి



**చిట్యాల, జనవరి 08( జనం సాక్షి ):** బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని తగలబెట్టిన దేశద్రోహులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య అన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నే యుగేందర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటాన్ని తగలబెట్టడానికి నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహం ముందు నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య పాల్గొని మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికై పాటుపడి భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని మధ్యప్రదేశ్ లో దేశద్రోహులైన మతోన్మాదులు తగలబెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు.ఈ సంఘటనకు పాల్పడిన మతోన్మాదులు మోహిత్ శర్మ అతడి అనుచరులను కేంద్ర, ఆ రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే దేశద్రోహి కింద కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ గారి ఆశయాలను భారత రాజ్యాంగ విలువలను కాపాడాలని అంబేద్కర్ కోరుకున్న సమాజాన్ని నిర్మించుటకు ప్రభుత్వాలు చొరవ చూపాలన్నారు . ప్రభుత్వాలు నిందితులపై కఠిన చర్యలు తీసుకోనట్లయితే దళిత సంఘాల ఆధ్వర్యంలో దశలవారిగా భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు .

ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు, గురుకుంట్ల కిరణ్, తిరుపతి , కట్కూరి రాజేందర్ ,కలికోట పోషాలు తదితరులు పాల్గొన్నారు.

## ముల్కనూర్ శివారులో గుర్తుతెలియని వ్యక్తి శవం లభ్యం

**భీమదేవరపల్లి:జనవరి 08(జనం సాక్షి)** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ గ్రామ శివారులో సమ్మక్క గుట్ట వద్ద గురువారం గుర్తుతెలియని వ్యక్తి శవం లభ్యమైంది. సమాచారం అందుకున్న ముల్కనూర్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు.మృతుడు వయసు సుమారు 30 నుంచి 40 సంవత్సరాల మధ్య ఉండవచ్చని పోలీసులు అంచనా వేస్తున్నారు.మృతుడి ఎడమవైపు ఛాతిపై ఇంగ్లీష్‌లో అమ్మ అని పచ్చబొట్టు ఉంది. శరీరంపై నలుపు రంగు జీన్స్ ప్యాంట్, తెల్లటి పింక్ కలర్ ఫుల్ హ్యాండ్స్ చొక్కా ధరించి ఉన్నట్లు ఎస్సై రాజు తెలిపారు.శవం పూర్తిగా కూలిన స్థితిలో ఉండటంతో గుర్తుపట్టడానికి వీలు లేకుండా ఉందని పోలీసులు పేర్కొన్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ గుర్తుతెలియని మృతుడి వివరాలు ఎవరికైనా తెలిసినట్లయితే లేదా సంబంధిత సమాచారం ఉన్నట్లయితే ముల్కనూర్ పోలీస్ స్టేషన్‌ను వెంటనే సంప్రదించాలని ఎస్సై కోరుతున్నారు.

## ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలి



**ఖానాపురం, జనవరి 8 (జనం సాక్షి):**పార్టీలకతీతంగా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అధికారుల సమన్వయంతో సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించాలని ఖానాపురం సర్పంచ్ దాసరి రమేష్ అన్నారు. గురువారం ఖానాపురం గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించే వైద్యశాఖ, అంగన్వాడి, మహిళా సంఘాలు, ఎంఎన్ఆర్ఈజీఎస్, హౌసింగ్, శాఖలతో సర్పంచ్ దాసరి రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ. ..అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు జవాబుదారితనంగా ఉండి ప్రభుత్వ పథకాలను నిజమైన లబ్ధిదారులకు అందేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. వైద్య, ఆరోగ్య శాఖకు సంబంధించి గ్రామీణ ప్రాంతాల్లో సుఖ ప్రసవాల కోసం గర్భిణీ స్త్రీలను చైతన్య పరచాల్సిన బాధ్యత ఏఎన్ఎంలు, ఆశ వర్కర్ల లపై ఉందని, బాలింతలకు పోష్టిక ఆహారం అందించే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. గృహ నిర్మాణాలకు సంబంధించి దళారుల ప్రమేయం లేకుండా లబ్ధిదారులకు నిర్మాణాలను బట్టి వెంటనే ఆన్లైన్ చేసి వారి ఖాతాలో డబ్బులు పడేటట్లు చూడాలని అన్నారు. గ్రామంలోని ఏడు అంగన్వాడి సెంటర్లలల్లో టీచర్లు, ఆయాలు విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచి, ప్లే స్కూల్స్ నిర్వహించాలనీ, విద్యార్థులకు గర్భిణీ స్త్రీలకు అందించే పౌష్టిక ఆహారాన్ని క్రమం తప్పకుండా మెనూ ప్రకారం అందించాలని సూచించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పథకంలో పేదలందరికీ న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సుప్రజ గృహ నిర్మాణ శాఖ ఏఈ నవీన్ శ్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి హారిక వివో ఏలు ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కస్తూర్బా విద్యార్థినిల ప్రతిభ

### రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినిలు

### అభినందించిన కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి



**చెన్నారావుపేట, జనవరి 8(జనం సాక్షి):** వరంగల్ జిల్లా స్థాయిలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో చెన్నారావుపేట కస్తూర్బా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనపరిచారు.వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జెఎన్ఎస్ స్టేడియంలో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ 20 ఇయర్స్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీలను నిర్వహించారు. ఈ ఛాంపియన్ షిప్ పోటీల్లో చెన్నారావుపేట కస్తూర్బా విద్యార్థినులు ప్రభంజనం సృష్టించారు. పూజారి శ్రీనిధి ఏడవ తరగతి 60 మీటర్స్ రన్నింగ్ లో జిల్లా ప్రథమ స్థానం సాధించింది రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది. బానోత్ తులసి 6వ తరగతి షాట్ పుట్ బ్యాక్ త్రోలో జిల్లా ప్రథమ స్థానం సాధించింది. మరియు 60 మీటర్స్ రన్నింగ్ లో జిల్లా ద్వితీయ స్థానాన్ని మరియు లాంగ్ జంప్ లో జిల్లా తృతీయ స్థానాన్ని సాధించింది. సాదు అక్షయ ప్రియ ఆరవ తరగతి కిడ్స్ జావిలిన్ త్రో లో జిల్లా ప్రథమ స్థానాన్ని సాధించింది. బానోతు దీపిక ఏడవ తరగతి షాట్ పుట్ బ్యాక్ త్రోలో జిల్లా ద్వితీయ స్థానం సాధించింది. భూక్య నికిత 8వ తరగతి 400 మీటర్స్ రన్నింగ్ లో జిల్లా తృతీయ స్థానాన్ని సాధించింది. అలాగే ఎం గంగోత్రి, బి.ఐశ్వర్య, బి.షర్మిల, సిహెచ్. సహశ్రీ, ఎల్. సంజన, కే. చరిత, బి. అక్షయ, డి. చందన, వి. శివాని, బి.కవిత లకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ లు అందుకున్నారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయురాలు భూక్య కమలమ్మలను కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ మిట్టపల్లి జ్యోతి, ఉపాధ్యాయ బృందం గురువారం పాఠశాలలో అభినందించారు.

## యూరియా అందుబాటులో ఉంచాలి మండల ప్రత్యేక అధికారి. రౌఫ్ ఖాన్



**బెల్లంపల్లి, జనవరి 8, (జనంసాక్షి)**యూరియా నిల్వలు అందు బాటులో ఉంచాలని బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల ప్రత్యేక అధికారి రౌఫ్ ఖాన్ ఆదేశించారు. యూరియా నిలువలకు సంబంధించిన బిల్ బుక్స్, స్టాక్ రిజిస్టర్ ఈ - ఫాస్ మెషిన్ పరిశీంచారు. అన్ని సరిగా ఉండాలని, ధరల పట్టికపై ఎప్పటికప్పుడు అప్డేట్ చెయ్యాలని, రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని డీలర్లను ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీఓ అబ్దుల్ హై, ఏఈఓ రాంచందర్ ఉన్నారు.

## ఘనంగా బీమదేవర జెండా పండగ

**బెల్లంపల్లి, జనవరి 8, (జనంసాక్షి)**బెల్లంపల్లి నియోజకవర్గంలో గురు వారం ఆదివాసీ కొలవార్లు 24వ బీమదేవర జెండా పండగను ఘన ంగా జరుపుకున్నారు. ఆదివాసీ మన్నె కులస్తులను సుప్రీం కోర్టు ఆది వాసీ కొలవార్లుగా గుర్తుంచి ఎస్టీగా ధ్రువీకరించిన సందర్భంగా తమ కుల దైవం అయిన బీమన్న దేవుని పేర బీమదేవర జెండా పండగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని వారు తెలిపారు. గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని బీమన్న దేవుడిని వేడుకున్నారు. మైలారంలో నిర్వహించిన కార్యక్ర ్మంలో ఆదివాసీ కొలవార్ మండల ప్రధాన కార్యదర్శి జంబి శ్రీనివాస్, వార్డు సభ్యుడు నాయిని యువనాయకులు, కులస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డుకు మారమ్మత్తులు చేయించిన సర్పంచ్



**బెల్లంపల్లి, జనవరి 8, (జనంసాక్షి)**బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం గొల్లపల్లి సర్పంచ్ జాడి లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో గురువారం రోడ్డుకు మరమ్మత్తులు చేయించారు. రోడ్డు చెడిపోయి గుంతల మాయంగా మారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురు కుంటున్న అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ రోడ్డుకు మరమ్మత్తులు చేయించకపోవడంతో గ్రామస్తుల సహకా రంతో సర్పంచ్ ఆధ్వర్యంలో పంచాయతీ పాలకవర్గం సభ్యులు స్వయంగా పాల్గొని రోడ్డుకు మరమ్మత్తులు చేయించారు. నూతన పాలకవర్గం స్పందించి రోడ్డుకు మరమ్మత్తులు చేయించడంతో గ్రామస్తులు నూతన పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ మొగిలి, వార్డు సభ్యులు మధునక్క, మాజీ సర్పంచ్ ఇందూరి గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడలు ...విద్యార్థుల జీవితాలకు బాటలు

**సారంగాపూర్,జనవరి8(జనం సాక్షి)**తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు సారంగాపూర్ మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడలపై అవగాహన సదస్సు, భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బస్టాండ్ వరకు సాగిన ఈ ర్యాలీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎ డీఓ, లక్ష్మీ కాంతారావు తాసిల్దార్ సంధ్యారాణి, ఎస్సై శ్రీకాంత్ ,సర్పంచ్ భూమన్న, ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, సర్పంచ్, వార్డు సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొని క్రీడల ప్రాముఖ్యతను వివరించారు.

# సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రయ్య**



**మంచిర్యాల ప్రతినిధి, జనవరి 8(జనంసాక్షి) :** సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రయ్య అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రముఖ శిక్షణ సంస్థ డా. ఎంసీఆర్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ (ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి.) "రైట్ టు ఇన్ఫర్మేషన్ చట్టం ఉ 2005 (ఆర్. టి. ఐ. చట్టం)"పై జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు నిర్వహించిన 2 రోజుల శిక్షణ కార్యక్రమానికి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ ద్వారా ఉద్యోగులకు సమాచార హక్కు ( ఆర్.టి.ఐ.) చట్టం ముఖ్య ఉద్దేశాలు, చట్టంలోని ప్రధాన నిబంధనలు, మినహాయింపులు, అప్పీలు విధానం, ప్రజా సమాచార అధికారి (పి.ఐ.ఓ.), సహాయ ప్రజా సమాచార అధికారి (ఎ.పి.ఐ.ఓ.), ఫస్ట్ అప్పీలెట్ అథారిటీ (ఎఫ్.ఎ.ఎ.)ల బాధ్యతలు వంటి అంశాలపై వివరించారు. సమాచార హక్కు చట్టం ఆవిర్భావం, లక్ష్యాలు, పౌరుల హక్కులు, అభ్యర్థన దాఖలు విధానం, రుసుములు, కాలపరిమితులు, సమాచార మినహాయింపులు, వ్యక్తిగత గోప్యత – ప్రజాహిత అంశాలు, ఫస్ట్ అప్పీల్, సెకండ్ అప్పీల్ ప్రక్రియ, ఉత్తమ అమలు పద్ధతులు గురించి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రజలకు మరింత పారదర్శక, బాధ్యతాయుత పరిపాలన అందించడంలో సమాచార హక్కు చట్టం కీలక సాధనం కావడంతో, ఈ శిక్షణ ద్వారా సమాచార హక్కు చట్టం సమర్థవంతమైన అమలుకు అవసరమైన అవగాహన, నైపుణ్యాలు పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కార్యాలయంలో ఆర్.టి.ఐ. రిజిస్టర్ పకడ్బందీగా నిర్వహించాలని, తద్వారా సంబంధిత నివేదికలు తయారు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ (శిక్షకుడు) కిషన్, ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి., ఉద్యోగులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వారానికి రెండు సార్లు రాని సీతనగరం ప్రిన్సిపాల్

వాడుకుంటున్నట్లు తెలుస్తుంది. కిందిస్థాయి సిబ్బందితోనే హాస్టల్ నిర్వహణ జరుగుతుండగా ఎప్పుడు ఎవరెల్లి అడిగిన సార్ పని మీద బయటకి వెళ్ళాడు హాస్టల్ పని అని చెప్పి ఇన్చార్జ్ చెపుతున్నాడు తప్ప సార్ ఎప్పుడు హాస్టల్లో ఉండడు అయితే హాస్టల్స్ కు రావలసిన నిధులలో మాత్రం సార్ చేయి మాత్రం తప్పకుండా ఉంటుంది.ప్రభుత్వ నిబంధనల మేరకు ఆశ్రమ పాఠశాలలో మెనూ పాటించాల్సి ఉండగా,వారంలో నిర్ణయించిన విధంగా విద్యార్థులకు మెనూ ప్రకారం పుడ్డు అందించాలి. కానీ అవి ఏమి పాటించడం లేదు వాస్తవానికి నెలకు ఆరుసార్లు చికెన్,నాలుగు సార్లు మటన్, వారానికి రెండుసార్లు గుడ్డు పెట్టాల్సి ఉండగా,ఇవన్నీ పెట్టడం అటుపక్క నుంచి కనీసం గుడ్డు కూడా నెలలో ఒక్కసారి కూడా పెట్టడం లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు.అయితే గురుకుల పాఠశాలలో విద్యార్థుల సంఖ్య రోజురోజుకు తగ్గిపోతున్న మరోవైపు పాఠశాలలో ఉండే విద్యార్థుల సంఖ్యకు హాజరు రిజిస్టర్ లో ఉండే సంఖ్యకు భారీవ్యత్యాసం ఉండడం చర్చనీయాంశంగా మారుతుంది. ప్రభుత్వం సంక్రాంతి సెలవులను ఈనెల 10 నుండి 16వ తేదీ వరకు ఇచ్చిన సంగతి తెలిసిందే.ఈ క్రమంలో ఒకటో తేదీ నుండే విద్యార్థులను సెలవులు తీసుకోవాలని పురమాయించడం వెళ్లిపోవాలని చెప్పారని ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. విద్యార్థుల సంఖ్య కూడా తగ్గడంతో ఈ ఆరోపణలకు బలం చేకూరుతుందని విద్యార్థులు ఇండ్లకు వెళ్లిన రిజిస్టర్ లో మాత్రం వారికి అనుకూలంగా నమోదు చేయడం గమనార్హం.కాదా విద్యార్థులు వారి భద్రతను దృష్టిలో పెట్టుకోకుండా ఏమరపాటు ప్రదర్శించడం లాభాపేక్షతో హాస్టల్స్ నిర్వహించడం సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని సమాచారం.ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ హాస్టల్ విషయంలో వార్డెన్ విషయంలో చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

## 10వ తరగతి ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

బాలికా విద్యపై ప్రదర్శించిన నాటికను అందరు తిలకించారు. ఈ కార్యక్రమంలో ఏ సి జి ఈ మల్లేశం, సమగ్ర శిక్ష సమన్వయ కర్తలు భరత్, సత్యనారాయణమూర్తి, నిర్మల్ జిల్లా సమన్వయకర్త నవీన జ్యోతి, సహాయ సమన్వయకర్త రమాదేవి, ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేక అధికారులు, మాస్టర్ ట్రైనర్ జ్యోతి, పాల్గొన్నారు.

# ప్రజా సంక్షమమే ప్రభుత్వ ధ్యేయం

**కొండుకుర్‌లో చీరల పంపిణీ**



**కడెం, జనవరి 8(జనంసాక్షి) :** కడెం మండలం లోని కొండుకూర్ గ్రామంలోనీ గ్రామ కార్యాలయంలోతెలంగాణ ప్రభుత్వం ద్వారా వచ్చిన ఇందిరమ్మ చీరలని కొండుకూర్ గ్రామ ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి గ్రామ సెక్రెటరీ అరుణ తో కలిసి లబ్దిదారులకి చీరలని గురువారం రోజున పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సంపత్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకి పెద్ద పీఠ వేస్తుందని మహిళలకు, వడ్డీ లేని రుణాలు , ఉచిత బస్సు ప్రయాణం చీరల పంపిణీ, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ మరియు అనేక మహిళా సాధికారిత అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపడుతుంది అని అన్నారు . ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్‌లో ముఖ్యమంత్రి కప్ టార్చ్ లైట్ ర్యాలీ



**నిర్మల్ రూరల్, జనవరి7 (జనం సాక్షి) :** జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశానుసారం నిర్మల్ గ్రామీణ మండలం కొండాపూర్ గ్రామంలో గురువారం ముఖ్యమంత్రి కప్ టార్చ్ లైట్ ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ గ్రామీణ ఎం.పి.ఓ కుంట శ్రీనివాస్ గౌడ్, ఎంఈఓ వెంకటేశ్వర్లు,పంచాయితీ కార్యదర్శి సతీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్,గ్రామ సర్పంచ్ ఏ.ముత్తవ్వ,ఉప సర్పంచ్ పీ.పోతన్న, వార్డు సభ్యులు,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## ఏరియా ఆసుపత్రి లో మెరుగైన వైద్య సేవలు అందించండి

- ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్
- బేబీ ఫీడింగ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో వైద్యుల పని తీరుపై ఎమ్మెల్యే అసంతృప్తి



**భైంసా జనవరి 08 ( జనం సాక్షి) :** భైంసా ఏరియా ఆసుపత్రిలో ప్రభుత్వం అత్యధిక పరికరాలు ఇచ్చినప్పటికీ వాటికి ఉపయోగంలోకి తేవడం లేదెందుకని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ ఏరియా ఆసుపత్రి వైద్యుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం భైంసా ఏరియా హాస్పిటల్ లో ఆరు లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన బేబీ ఫీడింగ్ సెంటర్ ను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నప్పటికీ అధికారులు వాటిని ఉపయోగించడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారన్నారు. ప్రారంభోత్సవం అనంతరం ఆయన ఆసుపత్రిలో ఎస్. ఎన్. సి యూ. ( ప్రత్యేక శిశు సంరక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడే ఉన్న జాయింట్ కలెక్టర్ తో మాట్లాడుతూ హైదరాబాదులో నిమ్స్ ఆస్పత్రి ప్రైవేట్ ఆసుపత్రికి ధీటుగా నడుస్తుందన్నారు. ఏరియా ఆసుపత్రిలో బేబీ వార్మర్ మిషన్ లు, ఐ. సి యు. సెంటర్ ఉపయోగం లోకి తేవాలని సూచించారు. కొందరు డాక్టర్ లు సొంతగా ఏజెంట్లను పెట్టి ఆస్పత్రి నుండి రోగులను తరలించడం సరికాదన్నారు. ఇకనైనా తీరు మార్చుకొని పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో బాగుండాలన్న ఉద్దేశంతో అసెంబ్లీలో మాట్లాడడం జరిగిందన్నారు. సబ్ కలెక్టర్ సాంకేత్ కుమార్ మాట్లాడుతూ త్వరలోనే వైద్యులచే సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ఆస్పత్రిని బాగుపరుస్తామన్నారు. ఎమ్మెల్యే వెంట డి సి హెచ్ ఎస్ ఏరియాస్పత్రి సూపరిడెంట్ డాక్టర్ కాశీనాథ్, వైద్యులు విజయానంద్, సీనియర్ వైద్యులు డాక్టర్ దామోదర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బి. గంగాధర్, భైంసా మండల బిజెపి అధ్యక్షులు దేగాం సర్పంచ్ సిరం సుష్మరెడ్డి, నాయకులు వెంగళరావు తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా నరేందర్

**చిట్యాల, జనవరి 08( జనం సాక్షి) :** తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన కట్కూరి నరేందర్ ను రాష్ట్ర అధ్యక్షులు కామర్తపు మురళి నియామక పత్రం అందజేశారు. ఈ మేరకు గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన పద్మశాలి కుల సంఘం జిల్లా స్థాయి సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఆల్ఫోర్స్ ఈ టెక్నో స్కూల్లో అంబరాన్ని అంటిన సంక్రాంతి ముందస్తు వేడుకలు



**నిర్మల్ బ్యూరో, జనవరి8 (జనంసాక్షి) :** నిర్మల్ జిల్లాలోని ఆల్ఫోర్స్ఈ టెక్నో హైస్కూల్లో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి విచ్చేసి భోగిమంటలు వెలిగించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. గంగిరెద్దులు, పంట పొలం, బొమ్మల కొలువు, ముగ్గుల పోటీలు, పిల్లలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం పాఠశాల విద్యార్థులతో గాలిపటాలు ఎగురవేసి పిల్లలో ఉత్సాహాన్ని నింపారు. పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి పిండి వంటలలో పాల్గొన్నారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆల్ఫోర్స్ పాఠశాలలో కేవలం విద్యనే కాకుండా మన జాతీయ పండుగలను, రాష్ట్ర పండుగలను వాటి గొప్పతనాన్ని విశిష్టతను పిల్లలకి తెలియజేస్తూ విద్యతోపాటు అన్ని రంగాల్లో మంచి జ్ఞానాన్ని అందిస్తున్నామని తెలియజేశారు. విద్యార్థులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పిల్లలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిర్మల్ పట్టణానికి నూతన సిఐగా ఎం. నైలు బాధ్యతలు స్వీకరణ



**నిర్మల్ బ్యూరో, జనవరి 08:(జనంసాక్షి) :** నిర్మల్ పట్టణ పోలీస్ స్టేషన్‌కు నూతన ఎస్‌హెచ్‌వోగా ఎం. నైలు( సర్కిల్ ఇన్స్పెక్టర్) గురువారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. భైంసా రూరల్ సర్కిల్‌లో పనిచేసిన ఆయనను నిర్మల్ పట్టణానికి బదిలీ చేశారు. ఇదే సమయంలో ఇప్పటివరకు ఎస్‌హెచ్‌వోగా ఉన్న ఎం. ప్రవీణ్ కుమార్ ఇన్స్పెక్టర్ భైంసా రూరల్‌కు బదిలీ అయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో శాంతి భద్రతలు కాపాడుతానని తెలిపారు.

# ప్రయోగ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు: డీఐఈఓ

**బోర్డు ఆదేశాల మేరకు ప్రయోగాలకు సిద్ధం కావాలని సూచన**



**నర్సంపేట జనవరి 8 (జనం సాక్షి) :** ఇంటర్ వార్షిక పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేస్తూ ఫిబ్రవరి 2వ తేదీ నుండి నిర్వహించబోయే ప్రయోగ పరీక్షలకు కళాశాలలు సన్నద్ధం కావాలని జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ విద్యార్థులకు సూచించారు. గురువారం నాడు నర్సంపేట పట్టణంలోని ఎస్సార్ ఒకేషనల్ జూనియర్ కళాశాలను సందర్శించి ప్రయోగశాలలను పరిశీలించారు. కళాశాలలో ప్రీ-ఫైనల్ పరీక్షల తీరుతెన్నులను, విద్యార్థుల సన్నద్ధతను పరిశీలించారు. ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు అన్ని ప్రయోగశాలల్లో సీసీ కెమెరాలు, ఇంటర్నెట్, వైఫై, కంప్యూటర్ తదితర వసతులు కల్పించాలని అన్నారు. షెడ్యూల్ ప్రకారం ఇంగ్లీష్, సైన్స్ తదితర ప్రాక్టికల్స్ కు విద్యార్థులను సకాలంలో సిద్ధపరచాలని దిశానిర్దేశం చేసారు. కళాశాలల్లో పర్యావరణ పరీక్షల రికార్డులు మరియు అంతర్గత పరీక్షల తీరుతెన్నులను పరిశీలించారు. పరీక్షల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ప్రిన్సిపాళ్లు తగు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. ఈ సందర్భనలో కళాశాల చైర్మన్ కొయ్యడి సనత్ కుమార్, ప్రిన్సిపాల్ కొయ్యడి శిరీష, లైన్ ప్రవీణ్, హారిబుషన్ కార్యాలయ సిబ్బంది రాజశేఖర్, కొలంబో తదితరులు పాల్గొన్నారు.



# వినతి పత్రం అందజేత

**ఆత్మకూరు, జనవరి 8 (జనం సాక్షి) :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పిలుపు మేరకు బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలనీ ఆత్మకూర్ మండలంలో తహసీల్దార్ కి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో వెనుకబడిన తరగతులను కావాలనే నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ వైఖరికి ఇది ప్రత్యక్ష నిరసన అని,ఎస్సీ, ఎస్టీల తరహాలోనే తక్షణమే బీసీ సబ్ ప్లాన్ చట్టబద్ధంగా అమలు చేయాల్సిందే అని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. గురువారం హన్మకొండ జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలో తహసీల్దార్ ని కలిసిఈ మేరకు వినతిపత్రం సమర్పించారు.

# జిల్లా స్థాయిలో నిర్వహించే ఎల్టా ఆంగ్ల ప్రతిభా పాటవ పోటీలను విజయవంతం చేయండి

- **ఎల్టా మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బయగాని రామ్మోహన్**



**మరిపెడ జనవరి 8 (జనంసాక్షి) :** ఈ నెల 9వ తేదీన మహబూబాబాద్ జిల్లా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా) ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఆంగ్ల ప్రతిభా పాటవ పోటీలను రవి చంద్ర కన్వెన్షన్ హాల్, మహబూబాబాద్ నందు నిర్వహించబోతున్నామని ఎల్టా ( ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్) మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బయగాని రామ్మోహన్ తేలియజేశారు. మండల స్థాయిలో విజేతలుగా నిలిచి, జిల్లాస్థాయిలో పాల్గొనే 18 మండలాల నుండి 144 మంది విద్యార్థులు ఉదయము 9 గంటలకు ఆర్ సి ఫంక్షన్ హాల్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చెప్పారు. ఈ పోటీల వలన విద్యార్థులలో ఆంగ్ల భాషా నైపుణ్యాలను పెంపొందించే విధంగా ఎల్టా ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఇంగ్లీష్ టీచర్లు సహకారం అందించాలని కోరారు.



# తాడిచర్ల లో చీరలు పంపిణి చేసిన తిర్రి అశోక్

**మల్హర్, జనవరి 08(జనంసాక్షి) :** మండల కేంద్రమైన తాడి చర్ల గ్రామం లోని ఐదో వార్డు పరది లో గురువారం రోజున రెండో విడత ఇందిరమ్మ చీరల పంపిణి చేసిన ఐదో వార్డు సభ్యులు తిర్రి అశోక్. అనంతరం అయన మాట్లాడు తూ ప్రతి ఆడబిడ్డకు ఇందిరమ్మ చీరలు అందించాలి అనే లక్ష్యం తో కాంగ్రెస్ ప్రభుత్వం రెండో విడత చీరల పంపిణి కార్యక్రమం చేపట్టింది అని పేర్కొన్నారు. ఐదో వార్డు లో అధికంగా అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి నావంతు కృషి చేస్తానని అన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణి లో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి అని భారత మాత విఓఎ బొంతల సరితకు సూచించారు.

# సాఫ్ట్ బాల్ పోటీలకు చెన్నూరు క్రీడాకారిణి



**పాలకుర్తి, జనవరి 08(జనంసాక్షి) :** ఈ నెల 9, 10, 11 తేదీల్లో హర్యాన రాష్ట్రంలో జరిగే సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ చాంపియన్ షిప్ పోటీలకు మండలంలోని చెన్నూరు క్రీడాకారిణి బాలబోయిన సైమ్రలిక పాల్గొంటున్నట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాజేంద్రం తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 21 నుంచి 23 వరకు మెదక్ లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో సైమ్రలిక పాల్గొని మంచి ప్రతిభ కనబరచడంతో జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైందని తెలిపారు. హర్యానలో జరిగే పోటీలలో పాల్గొంటున్న సైమ్రలికను గ్రామ సర్పంచు కారుపోతుల శ్రీనివాస్, మాజీ సర్పంచు పార్వతీ, రాజేశ్వర్రావు, కారుపోతుల వేణు అభినందించారు.

# యువ పరివర్తన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోని శిక్షణ



**ఏటూరునాగారం, జనవరి 08(జనంసాక్షి) :** జిల్లాలోని గోవిందరావుపేట తాడ్వాయి ఏటూరునాగారం మంగపేట కన్నాయిగూడెం వాజేడు వెంకటాపురం మండలా లకు చెందిన నిరుపేద కుటుంబాలలో జీవనం కొనసాగిస్తున్న యువతి యువకులు చదువు మధ్యలోనే ఆపేసిన వారు ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న వారు సమయాన్ని వృధా చేయకుండా స్వయం ఉపాధి పై దృష్టి సారించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే గొప్ప సంకల్పంతో యువ పరివర్తన్ ఫౌండేషన్ ద్వారా మహిళలు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కోఆర్డినేటర్ కేంచా నరేష్ తెలిపారు. శిక్షణ వివరాలు: కుట్టు మిషన్(టైలరింగ్) శిక్షణ 45 రోజులు బ్యాచ్ 25 నుండి 30 మంది ఉండాలి ఫీజ్ 1500 మాత్రమే, మగ్గం వర్క్ శిక్షణ 45 రోజులు బ్యాచ్ 25నుండి 30 మంది ఉండాలి ఫీజు 2500 మాత్రమే, బ్యూటీ పార్లర్ శిక్షణ 45 రోజులు ఫీజ్ 3500 మాత్రమే బ్యాచ్ 30మంది ఉండాలి. అనుభవం కలిగిన నిపుణులచే శిక్షణ ఇవ్వటం జరుగుతుంది. డాక్యుమెంట్లు: ఆధార్ కార్డు జిరాక్స్, 2 ఫోటోలు, శిక్షణ అనంతరం సర్టిఫికెట్ ఇవ్వబడును. వివరాల కొరకు క్రింది ఫోన్ నెంబర్ ను 9618461307 సంప్రదించగలరని తెలియజేశారు.

# మేఘన ఉమెన్ వెల్ఫేర్ సొసైటీ చేయూత

**అనారోగ్య బాధితులకు ఆర్థిక సాయం అందించిన సుహాసిని**

**భీమదేవరపల్లి, జనవరి 08(జనం సాక్షి) :** భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు మేఘన ఉమెన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. సొసైటీ అధ్యక్షురాలు సుహాసిని గురువారం బాధిత కుటుంబాలను స్వయంగా కలిసి నగదు సహాయంతో పాటు పండ్లు,కోడి గుడ్లు అందజేశారు.

వంగర గ్రామానికి చెందిన రజనీకాంత్ కుమారుడు చింటూకు రూ.20 వేల రూపాయలు, మల్లమారి శ్రీనివాస్‌కు రూ.10 వేల రూపాయలు, బత్తినీ రాజయ్యకు రూ.2,500, రోడ్ద కొమురమ్మకు రూ.2,500లను ఆర్థిక సాయంగా అందించినట్లు సుహాసిని తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,పేద కుటుంబాలకు చెందిన వారు అనారోగ్యానికి గురై వైద్య ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారికి కొంత అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సహాయ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు.భవిష్యత్తులో కూడా మేఘన ఉమెన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు



చేపడతామని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు స్వరూప,రజిత,స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది బహిరంగ సభను ఘనంగా విజయవంతం చేయాలి

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఆదరి శ్రీనివాస్**



**భీమదేవరపల్లి:జనవరి 08 (జనం సాక్షి) :** ఈ నెల 18న ఖమ్మం పట్టణంలో నిర్వహించనున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 100 సంవత్సరాల శతాబ్ది బహిరంగ సభను ఘనంగా, చారిత్రాత్మకంగా విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఆదరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని అంబేద్కర్ కూడలిలో గురువారం సిపిఐ శతాబ్ది బహిరంగ సభ వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. పార్టీ ఆవిర్భావం నుండి నేటి వరకు సిపిఐ చేపట్టిన ఉద్యమాలు, ప్రజా పోరాటాలను ఈ సభలో స్మరించుకుంటూ, భవిష్యత్తులో పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసే దిశగా స్పష్టమైన కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ శతాబ్ది బహిరంగ సభకు సిపిఐ జాతీయ కార్యదర్శి రాజా సిపిఎం సహా వామపక్ష పార్టీల జాతీయ నాయకులు అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి హాజరుకానున్నారని తెలిపారు.

# సిపిఎంలో పలువురు చేరికలు



**పాలకుర్తి, జనవరి 08 (జనంసాక్షి) :** ఎర్రజెండా ఉద్యమాలు, నిత్యం ప్రజా ఉద్యమాలు, నిర్వహిస్తున్న పోరాటాలకు ఆకర్షితులై పలువురు సిపిఎం పార్టీలో చేరారు.గురువారం మండలంలోని దర్దపల్లి గ్రామానికి చెందిన దుంపల అశోక్, సుంకరి భరత్, గణపురం పవన్, ఎం. యుగంధర్ లు సిపిఎం పార్టీలో చేరారు, ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య వారికి సిపిఎం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న పోరాటాలకు ఆకర్షితులై పలువురు సిపిఎం లో చేరారని వారు తెలిపారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలగజేస్తాయి

- **ఎస్సై సృజన్ కుమార్**



**పాలకుర్తి/దేవరుప్పుల జనవరి 08(జనంసాక్షి) :** సంక్రాంతి పర్వదిన పుష్కరించుకుని దేవరుప్పుల మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ జరగనుంది. ఈ క్రీడా కార్యక్రమాన్ని ఎస్సై సృజన్ కుమార్ గురువారం ప్రారంభించారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ,16.116/-షీల్డ్, ద్వితీయ బహుమతి గా రూ, 11.116/-షీల్డ్ అందించనున్నారు, ఈ సందర్భంగా ఎస్సై సృజన్ కుమార్ మాట్లాడుతూ క్రీడల వల్ల మానసికోల్లాసంతో పాటు శారీరక దారుడ్యానికి దోహదం చేస్తాయని అన్నారు, యువత క్రీడలో రాణించాలని ఆకాంక్షంచారు. స్నేహపూరిత వాతావరణం లో క్రీడలను నిర్వహించు కోవాలన్నారు. మొదటి బహుమతిని సర్పంచ్ కౌడగాని అనుష నర్సింగరావు, ద్వితీయ బహుమతినీ ఉపసర్పంచ్ భాషిపెల్లి కళ్యాణి సోమాజి అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.